జిల్లా సగటు వర్షపాతం 10.8మిల్లీమీటర్లు

హనుమకొండ, ఆగస్టు 2 : జిల్లాలో శుక్రవారం వరకు 10.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా నడికూడ మండలంలో 28.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా వేలేరులో 2.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే, భీమదేవరపల్లి మండలంలో 4.9మిల్లీమీటర్లు, ఎల్కతుర్తిలో 8.6, కమలాపూర్‌లో 16.6, హసన్‌పర్తిలో 9.4, ధర్మసాగర్‌లో 3.7, కాజీపేటలో 3.3, హనుమకొండలో 6.1, ఐనవోలులో 7.1, పరకాలలో 15.6, దామెరలో 9.7, ఆత్మకూరులో 14.5, శాయంపేట మండలంలో 21.5 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి.

'రద్దు చేసిన రైళ్లను ప్రారంభించాలి'

కాజీపేట, ఆగస్టు 2 : కరోనా సమయంలో కాజీపేట రైల్వే జంక్షన్ నుంచి రద్దు చేసిన రైళ్లను తిరిగి ప్రారంభించాలని అఖిల పక్షం ప్రచార కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాజీపేటలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. కాజీపేట స్టేషన్ నుంచి బెల్లంపల్లి, బల్లార్షా, ఆదిలాబాద్ మీదుగా గతంలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో నడిపిన తడోబా ఎక్స్‌ప్రెస్ రైలును పునరుద్ధరించాలని కోరారు. అలాగే, కాజీపేట నుంచి తిరుపతికి రోజు సాయంత్రం భద్రకాళీ ఎక్స్‌ప్రెస్ రైలును, ప్రతి రోజు మధ్యాహ్నం సిర్పూర్ కాగజ్‌నగర్‌కు రైలును నడిపించాలని రైల్వే జీఎంకు విజ్ఞప్తి చేశారు. అలాగే, సీనియర్ సిటిజన్ల టికెట్లను తిరిగి కొనసాగించాలని కోరారు.

సొసైటీ రద్దు ఆర్డర్‌పై హైకోర్టు స్టే

మడికొండ, ఆగస్టు 2 : మడికొండలోని మెట్టురామస్వామి వడ్డెర స్టోన్ కట్టర్స్ లేబర్స్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌కు చెందిన డబ్బులను అధ్యక్షుడు పల్లపు యాదగిరి తన సొంతానికి వాడుకోవడంతో సభ్యుల ఫిర్యాదు మేరకు కార్యవర్గాన్ని డీసీవో నాగేశ్వర్‌రావు ఇటీవల రద్దు చేశారు. దీంతో అధ్యక్షుడు చేసిన తప్పులకు తమకు ఎలాంటి సంబంధం లేదని ఉపాధ్యక్షుడు పల్లపు మహేశ్, కార్యదర్శి వల్లెపు బాలరాజు, డైరెక్టర్లు పల్లపు రాజేందర్, వల్లెపు వెంకన్న, పీట్ల సమ్మక్క హైకోర్టును ఆశ్రయించడంతో డీసీవో జారీ చేసిన రద్దు ఉత్తర్వులపై నాలుగు వారాల పాటు స్టే విధించింది. దీంతో సంఘం నిధులను దుర్వినియోగం చేసిన అధ్యక్షుడు యాదగిరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆరుగురు కార్యవర్గ సభ్యులు శుక్రవారం డీసీవోకు వినతిపత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC LONG MEMO MISSING

★నేను, బాధిన వెలాంగని, తండ్రి: శ్రీనివాస్, DOB: 24-04-2003, పాఠశాల పేరు: ఫాతిమా బాలికోన్నత పాఠశాల. గత సంవత్సరం చదువల కారణంగా నేను నా Original SSC Long MEMO పోగొట్టుకోవడం జరిగింది. ఎవరికైనా దొరికితే క్రింది నంబరు తెలియజేయగలరు. సెల్: 8121352421, 8328388552.
NTW-000

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగస్వామ్యం చేయాలి

డివిజన్ల వారీగా ప్రత్యేకాధికారుల నియమాకం

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, ఆగస్టు 2 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేటర్ల సహకారంతో 66 డివిజన్లలో ఈ నెల 5 నుంచి 9 వరకు 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమం నిర్వహించాలన్నారు. హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని కార్యక్రమం నిర్వహించాలని, 5 రోజుల పాటు అధికారులు, సిబ్బందికి సెలవులకు అనుమతి లేదని తెలిపారు. 5న డివిజన్లలో ర్యాలీలు, పాఠశాలల్లో పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, 6న నీటిసరఫరా, ఇంకుడు గుంతలు, వాటర్ ట్యాంకుల శుభ్రం, క్లోరినేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 7న రోడ్లపై గుంతలు పూడ్చడం, లోతట్టు ప్రాంతాలను గుర్తించడం, శిథిలావస్థలో ఉన్న భవనాలు కూల్చివేసి, ఆ వ్యర్థాలతో రోడ్ల గుంతలు పూడ్చాలన్నారు. 8న డివిజన్లలో కుక్క కాటుపై అవగాహన కార్యక్రమాలు, జ్వర సర్వే, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని పేర్కొన్నారు. 9న ప్రభుత్వ స్థలాలు శుభ్రం చేయడం, డ్రైడేలో భాగంగా గృహాల్లో నిల్వ నీరు, రోడ్డు పక్కన ఉన్న పిచ్చిచెట్లను తొలగించాలని ఆమె అధికారులకు సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ శైలజ, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేశ్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ట్యాక్సేషన్ అధికారి బిర్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

సీజనల్ వ్యాధుల నిర్మూలనకు పటిష్ట చర్యలు..

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తూకు వివరించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి సీడీఎంఏ వీపీ గౌతమ్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, డీఎంహెచ్‌వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రేటర్‌లోని 66 డివిజన్ల దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీర్ఘకాలికంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో గంబూషియా చేపలను వేస్తున్నట్లు వివరించారు. మలేరియా సిబ్బంది రోజు 200 గృహాల్లో జ్వర సర్వే చేస్తున్నారని, నగరంలోని 155 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను డెంగీ, మలేరియా నిర్మూలనకు ప్రచారకర్తలుగా నియమించామని వివరించారు. ఇప్పటి వరకు 36 డెంగీ కేసులు నమోదు కాగా, మరణాలు సంభవించలేదని తెలిపారు. సీఎంహెచ్‌వో రాజేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, పరకాల మున్సిపాలిటీ కమిషనర్ నర్సింహ పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలను పరిష్కరించాలి..

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దేవేందర్ యాదవ్ కమిషనర్‌ను కోరారు. శుక్రవారం ఆమెను కలిసి డివిజన్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

సైట్ ఇన్‌స్పెక్షన్‌కు బదిలీ అధికారులు..

బహుళ నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం స్థల పరిశీలనను బదిలీ అయిన అధికారులతో కమిషనర్ నిర్వహించారు. వారం క్రితం బల్దియా నుంచి ఇతర మున్సిపాలిటీలకు బదిలీ అయిన టీపీవోలు బషీర్, సుష్మ కమిషనర్‌తో కలిసి స్థల పరిశీలనలో పాల్గొని కొలతలు వేశారు. రిలీవ్ అయిన అధికారులు తిరిగి అధికారికంగా స్థల పరిశీలనలో పాల్గొనడం ఏంటని పశ్నలు వస్తున్నాయి.

యువకుడిపై గొడ్డలితో దాడి

ఆత్మకూరు, ఆగస్టు 2 : ఇంటి పక్కన స్థలం విషయంలో యువకుడిపై ఓ వ్యక్తి గొడ్డలితో దాడి చేసిన ఘటన పెంచికలపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన ఉర్మిళ అరుణ ఇటీవల ఇంటి నిర్మాణ పనులు పూర్తి కావడంతో గోడలకు ప్లాస్టింగ్ చేయడానికి కూలీలను పంపించింది. అయితే, స్థలం వదలలేదని ఇంటి పక్కన ఉండే ముదిగిరి రాజు తీవ్ర పదజాలంతో దూషించి గొడవకు దిగగా, 15 రోజుల క్రితం అరుణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సమస్య పరిష్కారం కాకపోవడంతో పెద్ద మనుషులు పంచాయితీ చేశారు. అరుణ ఇంటి పక్కన ఫీట్ స్థలం ఉందని గోడలకు ప్లాస్టింగ్ చేసుకోవచ్చని పెద్ద మనుషులు తీర్మానం చేయగా రాజు ఒప్పుకున్నాడు. కానీ, పగ పెంచుకున్న రాజు అరుణ కుమారుడు సందీప్‌పై గొడ్డలితో దాడి చేయగా, తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే, కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సందీప్‌ను 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు.

గాయపడిన సందీప్

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కాజీపేట ఆగస్టు 2 : కాజీపేట రైల్వే జంక్షన్ శివారులో గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. కాజీపేట జీఆర్పీ ఎస్సై మోహినొద్దీన్ కథనం ప్రకారం.. గురువారం రాత్రి 10.30 గంటల సమయంలో కాజీపేట-పెండ్యాల్ రైల్వేస్టేషన్ల మధ్యలో ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఉన్నతాధికారుల నుంచి సమాచారం వచ్చింది. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామని, మృతుడి వయసు సుమారు 30-35 ఏళ్ల మధ్య ఉంటుందని, 5.7అడుగల ఎత్తు, చామన ఛాయ, ఒంటిపై నేవీ బ్లూ కలర్ ప్యాంట్, ఎర్ర రంగు బనియన్ ధరించి ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచామన్నారు. సంబంధీకులుంటే కాజీపేట జీఆర్పీ స్టేషన్ లేదా 8712658609 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

భార్యపై అనుమానంతో భర్త..

భీమదేవరపల్లి : భార్యపై అనుమానంతో భర్త దండం రాజు(27) ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్లారంలో గురువారం రాత్రి జరిగింది. రాజుకు ఎనిమిదేళ్ల క్రితం రవళితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ క్రమంలో భార్యపై అనుమానంతో రాజు తాగుడుకు బానిసయ్యాడు. ఇటీవల చిట్టీ డబ్బులు కట్టేందుకు కొత్తకొండకు వెళ్లిన రవళిని అనుమానించి కొట్టాడు. దీంతో ఆమె తన కూతుళ్లను తీసుకుని పుట్టింటికి వెళ్లింది. ఇంటికి రావాలని పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో మనస్తాపం చెందిన రాజు ఇంట్లో ఉరేసుకున్నాడు. రాజు తల్లి లింగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ముల్కనూరు ఎస్సై సాయిబాబు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ఎల్కతుర్తి/హసన్‌పర్తి, ఆగస్టు 2 : ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హనుమకొండ దారిలో గల పెట్రోల్ పంపు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హసన్‌పర్తి మండలం మడిపల్లికి చెందిన యాదగిరి శుక్రవారం ఎల్కతుర్తిలోని తన బంధువుల ఇంటికి బైక్‌పై వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో ఎల్కతుర్తి శివారులోని పెట్రోల్ పంపు సమీపంలో కింద పడిపోయి ఉన్నాడు. గమనించిన స్థానికులు వెంటనే 108 ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలించారు. ప్రస్తుతం యాదగిరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. అలాగే, హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సీఐ సురేశ్ కథనం ప్రకారం.. చిలువేరు వీరస్వామి(60) వంగపహాడ్‌లోని ముస్కు నీలమ్మ ఇంటి ఎదుట మట్టి కలుపుతుండగా ఇదే గ్రామానికి చెందిన ముస్కు భరత్ స్కూటీపై అతివేగంగా వచ్చి అతడిని ఢీకొట్టాడు. వీరస్వామి కిందపడంతో అతడి కాలు పైనుంచి స్కూటీ వెళ్లింది. దీంతో వీరస్వామిని హనుమకొండలోని ఓ దవాఖానకు తరలించారు. బాధితుడి కుమారుడు పున్నం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎండు గంజాయి పట్టివేత

ఐనవోలు, ఆగస్టు 2 : ఎండు గంజాయిని ఐనవోలు పోలీసులు మండల కేంద్రంలో పట్టుకున్న ఘటన గురువారం జరిగింది. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని నంది సెంటర్ వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా, కొండపర్తి గ్రామానికి చెందిన బుంగ కల్యాణ్ అనుమానాస్పందగా ఆటోలో వచ్చి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఆ సదరు వ్యక్తిని పట్టుకొని ఆటోలో తనిఖీ చేయగా ప్లాస్టిక్ కవర్‌లో ఎండు గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు. కల్యాణ్ పై కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించిన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ శ్రీనివాస్, రాజు తదితరులు ఉన్నారు.

పట్టుబడిన వ్యక్తిని చూపిస్తున్న ఎస్సై

గంజాయి విక్రయదారుడు అరెస్టు

కాజీపేట : కాజీపేటలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని డీజిల్ కాలనీ ఏరియాలో ఎస్సై నవీన్‌కుమార్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్లాస్టిక్ కవర్ కలిగిన ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకుని తనిఖీ చేశారు. దాదాపు రూ.1500 విలువైన 60 గ్రాముల గంజాయి బయట పడినట్లు తెలిపారు. డీజిల్ కాలనీకి చెందిన మహ్మద్ అబ్దుల్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు

ఆత్మకూరు, ఆగస్టు 2 : పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండలంలోని మాజీ సర్పంచ్‌లు సచివాలయం వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. కాగా, ధర్నాకు హాజరైన మాజీ సర్పంచ్‌లు సావురే కమలారాజేశ్వర్‌రావు, బీరం శ్రీలత-రామకృష్ణారెడ్డి, అర్షం బలరామ్, రాజును పోలీసులు అరెస్టు చేసి, బొల్లారం స్టేషన్‌కు తరలించారు.

10లోగా రుణమాఫీ నిధులు రైతులకు ఇవ్వాలి

- 15వ తేదీలోగా రుణాలు రెన్యువల్ చేయాలి
- అధికారుల సమావేశంలో కలెక్టర్ పీ ప్రావీణ్య

హనుమకొండ, ఆగస్టు 2 : మొదటి దశలో మంజూరైన రుణమాఫీ నిధులను ఈ నెల 10వ తేదీలోగా రైతులకు అందజేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా బ్యాంకుల వారీగా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్‌బీఐ, యూబీఐ, ఏపీజీవీబీ లాంటి బ్యాంకుల్లో అధిక సంఖ్యలో రుణమాఫీ ఖాతాలు ఉన్నాయని, అదనపు సిబ్బందిని కేటాయించి 15వ తేదీలోగా మొదటి, రెండో విడుతల్లో రుణమాఫీ మంజూరైన రైతుల ఖాతాలను రెన్యువల్ చేయాలని ఆదేశించారు. రెండు విడుతల్లో సుమారు 37,000 మంది రైతులు లబ్ధి పొందగా, బ్యాంకర్లు 8500 మాత్రమే రెన్యువల్ చేశారని తెలిపారు. ఇకపై రోజువారీ సమీక్షలో నివేదిక సమర్పించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. మహిళా శక్తి పథకం గురించి బ్యాంకర్లకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున బ్యాంకర్లు సహకరించాలని కోరారు. బ్యాంకర్లు తమ పథకాల ద్వారా సబ్సిడీని అందించాలని కోరారు. ఈ పథకంలో 14 రకాల కార్యక్రమాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

అవసరం మేరకే విద్యుత్‌ను వాడుకోవాలి..

విద్యుత్‌ను అవసరం మేరకు వాడుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండలోని మర్కజీ ఉన్నత పాఠశాలలో హిటాచీ ఎనర్జీ కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టంను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యరశ్మి, గాలితో విద్యుత్‌ను నిరంతరాయంగా ఉత్పత్తి చేయొచ్చన్నారు. పాఠశాలలో సోలార్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఇటాచీ ఎనర్జీ కంపెనీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకో ఐదు యూనిట్లను మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని కోరారు. హిటాచీ ఎనర్జీ కంపెనీ ఎండీ, సీఈవో వేణు మాట్లాడుతూ కంపెనీ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాలలో సోలార్ ఎనర్జీ ప్లాంటును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నిట్ ప్రొఫెసర్లు సుబ్రహ్మణ్యం, సైదులు, డీఈవో అబ్దుల్ హై పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల కోసం కొనసాగుతున్న దీక్ష

హనుమకొండ, ఆగస్టు 2 : డబుల్ బెడ్ రూం ఇళ్లు వెంటనే కేటాయించాలని బాలసముద్రంలోని అంబేద్కర్‌నగర్, జితేందర్‌సింగ్‌నగర్ కాలనీల లబ్ధిదారులు చేపట్టిన దీక్ష శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపడుతున్న దీక్షలకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, ఎస్సీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర చంద్రమౌళి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే డబుల్ బెడ్ రూంలు ఇస్తామని చెప్పి, ఎనిమిది నెలలైనా కేటాయించలేదని మండిపడ్డారు. దీక్షలో సౌరం రఘు, చంద్రగిరి రమేశ్, గద్దపాటి లవకుమార్, రామంచ సతీశ్, వంగాల రాజశేఖర్, సాయికుమార్, కుర్సపల్లి రాజు, గుర్రం రాజు, శేషు, వంశీ, రంజిత్, లక్ష్మణ్, సుధాకర్, నితీశ్, సుందర్, బాబు, పరమేశ్వర్, ప్రశాంత్, సైదులు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ కిశోర్‌కుమార్

గుడుంబా అమ్మితే పథకాలు రద్దు

పరకాల ఏసీపీ కిశోర్ కుమార్

ఆత్మకూరు, ఆగస్టు 2 : గుడుంబా తయారు చేసినా, అమ్మినా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రద్దు చేయిస్తామని పరకాల ఏసీపీ కిశోర్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన గుడుంబా అమ్మకందారులు, తయారీదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సీఐ సంతోష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గుడుంబా అమ్మతున్న వారి లిస్టు తమ దగ్గర ఉన్నదని, ఇప్పటి నుంచి అమ్మకాలు నిలిపివేయకపోతే, భవిష్యత్తులో సంక్షేమ పథకాలకు నోచుకోరన్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐ తాతాజీ మాట్లాడుతూ.. గుడుంబా అమ్మితే రూ.లక్ష జరిమానా విధించడమే కాకుండా, జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. గ్రామంలో గుడుంబా అమ్మితే, ఆ గ్రామానికి కరెంటు బంద్ చేయిస్తామన్నారు. అప్పుడు గ్రామస్తులు గుడుంబా అమ్మే వారిపై విరుచుకుపడతారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు జగన్‌మోహన్‌రెడ్డి, జ్యోతి వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు ప్రవీణ్, అశోక్, ఏఈ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు రెయిన్ కోట్లు ఇస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ

పరకాల, ఆగస్టు 2 : మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత-రామకృష్ణ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పపర్సన్ మాట్లాడుతూ.. ప్రతి వార్డులో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తామని, సైడ్ డ్రైన్‌లను శుభ్రం చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తల్లీకొడుకు అదృశ్యం

హసన్‌పర్తి, ఆగస్టు 2 : తల్లీకొడుకు అదృశ్యం అయిన ఘటన హసన్‌పర్తిలో జరిగింది. సీఐ సురేశ్ కథనం ప్రకారం.. హసన్‌పర్తికి చెందిన పారపాటి సాయి శివాని తన భర్త, అత్తతో కలిసి ఉంటున్నది. గత నెల 17న సాయిశివానితో భర్త మణిదీప్, అతడి తల్లి గొడవ పడ్డారు. దీంతో మరుసటి రోజు సాయి శివాని తన పుట్టింటికి వెళ్లింది. తిరిగి గత నెల 22న హసన్‌పర్తిలోని ఇంటికి వచ్చే సరికి తాళం వేసి ఉంది. వారికి ఫోన్ చేయగా సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ అని వచ్చింది. చుట్టుపక్కల, తను పని చేసే చోట సంప్రదించగా, వారి ఆచూకీ తెలియలేదు. దీంతో శుక్రవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో సాయిశివాని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కమలాపూర్ : ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేశ్, ఎంపీవో రవి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సుప్రీం ఆమోదంపై సంబురాలు

దామెర/హసన్‌పర్తి/శాయంపేట/ఆత్మకూరు/కాజీపేట, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, వివిధ సంఘాల నాయకులు శుక్రవారం సంబురాలు జరుపుకున్నారు. దామెరలో ఎమ్మార్పీఎస్ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల ఇన్‌చార్జి గోవిందు రవికుమార్, పరిమళ శ్రీధర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మార్క రాజు ఆధ్వర్యంలో హసన్‌పర్తి భీమారంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజితావెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర సారంగపాణి గౌడ్, ఇర్మియా, చిట్టిబాబు, పరమేశ్, ప్రదీప్, సాయిచరణ్ పాల్గొన్నారు. శాయంపేటలో బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ, ఎమ్మార్పీఎస్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ ఫొటోకు క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు అరికెళ్ల ప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి అసెంబ్లీ సమావేశంలోనే అప్పటి సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణను కేంద్రం ఆమోదించాలని తీర్మానం చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకుడు విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అరికెళ్ల దేవయ్య, మస్క సదయ్య పాల్గొన్నారు. ఆత్మకూరులో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంద రవి, కోగిల కొర్నేల్ పాల్గొన్నారు. కాజీపేట చౌరస్తాలో దళిత మోర్చా సీనియర్ నాయకుడు ఈసంపల్లి కర్ణాకర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కోవెల జీవన్ ప్రకాశ్, డివిజన్ అధ్యక్షులు గంధసిరి శ్రీకాంత్, రేణిగుంట్ల కల్యాణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చి